
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.6, కనిష్ఠం 22.3



విండో డైరెక్టర్ల రాజీనామా వాపస్!

కోటగిరి, ఫిబ్రవరి 10: పొతంగల్ విశాల సహకార పరపతి సంఘం పాలకవర్గంలో తొమ్మిదిమంది డైరెక్టర్లు ఇటీవల రాజీనామా చేయగా.. ఎమ్మెల్యే సూచనతో తమ రాజీనామాలను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. సహకార సంఘంలో అవినీతి జరిగిందని, సమావేశాలు నిర్వహించలేదని సంఘం సభ్యులు రాజీనామాచేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి డైరెక్టర్లతో సమావేశమై రాజీనామాలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. అవినీతిపై విచారణ జరిపిస్తామని ఎమ్మెల్యే హామీతో డైరెక్టర్లు రాజీనామాలను వెనక్కి తీసుకున్నట్లు తెలిసింది.



- మంజీరా, ఇతర వాగుల వెంట తవ్వకాలపై అధికారుల ఆరా
- ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక పంపిన నిఘా ఏజెన్సీలు
- అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు ప్రయత్నాలు
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన తవ్వకాలపై ఆరా తీస్తున్న అధికారులు



ఇసుక రీచ్‌లపై సర్కారు నజర్!

నిజామాబాద్, ఫిబ్రవరి10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి జిల్లా ఇసుక రీచ్‌లపై ప్రభుత్వం నజర్ పెట్టింది. మంజీరా, గోదావరి, ఇతర వాగుల్లో తవ్వకాలపై ఆరా తీస్తోంది. ఇసుక రీచ్‌ల అనుమతుల వివరాలు సరిచూడడంతోపాటు తవ్వకాల్లో అనుమతులు ఇచ్చినా అన్నివిషయాలను పరిశీలించడంతోపా టు అక్రమంగా ఇసుక తవ్వ కాలు చేస్తూ తరలించే వారి పైన కఠినచర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని మంజీరా వెంట తవ్విన ఇసుకతవ్వకాలపై పూర్తిస్థాయిలో ఆరా తీయడంతోపాటు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న తవ్వకాలపై గడిచిన 15 రోజులుగా నిఘావర్గాలతో పాటు విజిలెన్స్ వింగ్ ద్వారా కూడా పూర్తి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది.

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

ఉమ్మడి జిల్లా పరిధిలోని మంజీరా, గోదావరి, పెద్దవాగు, కప్పలవాగు, పూలాంగ్ వాగులతోపాటు ఇతర వాగుల్లో భారీగా ఇసుక తవ్వకాలను చేశారు. ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వహయాంలో మంజీరా వెంట బిచ్కుంద, బీర్కూర్, పోతంగల్, సాలూర మండలాల పరిధిలో తవ్వకాలకు అనుమతిచ్చారు. బిచ్కుంద, బీర్కూర్ పరిధిలో ఎత్తిపోతల పథకాల పేరుపై టీఎస్ఎంఐడీసీకి రీచ్‌లను కేటాయించారు. పోతంగల్, సాలూర మండలాల పరిధిలో ప్రభుత్వ పథకాల కోసం వారంలో రెండురోజులు తవ్వకాలకు అనుమతులిచ్చారు. వీరితోపాటు పెద్దవాగు, కప్పలవాగు, ఇతరవాగుల్లో తవ్వకాలకు అధికారులు స్థానికంగా అనుమతులను మంజూరుచేశారు. వీటిపేరుపై ఇసుక దోపిడీ గత ప్రభుత్వ హయాంలో భారీగా జరిగింది. మంజీరా వెంట తవ్వకాల్లో ప్రతీరోజు వందలాది లారీల ఇసుకను తరలించారు. వీటిలో కొన్నింటికి అనుమతులుండగా, మరికొన్ని ఎలాంటి అనుమతు ల్లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేశారు. అప్పటి ప్రజాప్రతినిధుల అండతో యథేచ్ఛగా ఈ ఇసుక దందాసాగింది. ఇసుక వాహనాలను అడ్డుకున్నా ఆ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో వాహనాలను వదిలేశారు. చివరకు అనుకూలమైన అధికారులను ఆయా మండలాల్లో నియమించుకొని భారీగా ఇసుక అక్రమ రవాణా చేశారు. దీనిపై పలుగ్రామాల ప్రజలు అధికారులకు జిల్లాస్థాయి అధికారులు, రాష్ట్రస్థాయి మంత్రులకు కూడా ఫిర్యాదులను అందించారు. అయినా అప్పటి ప్రభుత్వహయాంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మంజీరావెంట నిబంధనలకు విరుద్ధంగా ఈ తవ్వకాలను చేసినట్లు జాతీయ హైడ్రాలజీ సంస్థ అధికారులు, రాష్ట్ర భూగర్భ జలవనరుల అధికారుల సంయుక్త సర్వేలో తేలింది. జియోట్యాగింగ్, ఇతర సాంకేతిక అంశాల ఆధారంగా పదేళ్లలో వచ్చే చేసిన ఇసుక తవ్వకాలను బట్టివారు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినా పట్టించుకోలేదు. మంజీరా వెంట ఇలాగే తవ్వకాలు చేస్తే మరో పదేళ్లలో భూగర్భ జలాలు అడుగంటుకుపోయి చుట్టూరా 20 కిలో మీటర్లలోపు గ్రామాల వ్యవసాయానికి ఇబ్బందులు ఎదురవుతాయని ఆ నివేదికలో పేర్కొన్నారు. అయినా అప్పటిఅధికారులు పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధులు సూచించిన విధంగానే ఈ తవ్వకాలు ఎక్కువగా జరిగాయి. జిల్లాలోని వాగులను సైతం వదల్లేదు. రెంజల్ మండలం కందకుర్తి, నీల వద్ద గోదావరిలో కూడా ఈ తవ్వకాలను చేశారు. నందిపేట, నవీపేట, మాక్లూర్, వేల్పూర్, భీమ్‌గల్, ధర్పల్లి, సిరికొండ, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల పరిధిలో ఇసుక తవ్వకాలు చేపట్టారు. ఈ దందా పదేళ్ల పాటు యథేచ్ఛగా కొనసానగింది.

తవ్వకాలపై దృష్టి పెట్టాలని ఆదేశాలు

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక తవ్వకాలపైన దృష్టిపెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇసుకపై సమీక్షించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశాలిచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉమ్మడి జిల్లా పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలు, వాటి వెనుక ఉన్న నేతల వివరాలు, వారికి సహకరిస్తున్న అధికారుల వివరాలను నివేదిక రూపంలో నిఘా వర్గాల ప్రభుత్వానికి పంపించాయి. ఏయే ప్రాంతంలో ఎక్కువగా తవ్వకాలు జరుగుతున్నాయి. మంజీరావెంట ఏయే మండలాల పరిధిలో ఎక్కువగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది.

సర్కారుకు అధికారుల నివేదిక

ఉమ్మడి జిల్లా పరిధిలోని వాగులవెంట ఎక్కడ ఎక్కువగా తవ్వకాలు అవుతున్నాయో పరిశీలించి ఈ నివేదికను పంపించారు. వీటి ఆధారంగా ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో గడిచిన వారంరోజులుగా గనులు భూగర్భశాఖ, రెవెన్యూ, రవాణా, పోలీస్, ఇరిగేషన్‌తోపాటు ఇతరశాఖల అధికారులు నజర్‌పెట్టారు. కొన్నిచోట్ల వాహనాలను పట్టుకుని సీజ్ చేస్తున్నారు. ఇసుకఅక్రమ తవ్వకాలకు పాల్పడేవారిపైన ఫైన్‌లు వేయడంతోపాటు క్రిమినల్ కేసులు కూడా పెట్టాలని ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో విజిలెన్స్ దర్యాప్తు చేసేందుకు కూడా సిద్ధమవుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది ఇతర నేతలు కూడా ఈ తవ్వకాలను ప్రోత్సహించడంతో వాటి వివరాలను కూడా పంపించడంతో అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణకు సిద్ధం అవుతున్నారు. మంజీరా, వాగులవెంట ఉన్న గ్రామాల రైతులు మాత్రం ఇష్టారాజ్యంగా చేపడుతున్న తవ్వకాలను ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రపంచ చాంపియన్‌కు..

అడుగు దూరంలో నిఖత్

- ఫైనల్‌కు చేరిన జిల్లాకు చెందిన బాక్సర్

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 10: ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ షిప్‌లో జిల్లాకు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ సత్తా చాటుతోంది. ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడానికి ఒక్క కేవలం అడుగు దూరంలో నిలిచింది. బల్గేరియాలో జరుగుతున్న 75వ ఇంటర్నేషనల్ బాక్సింగ్ పోటీలలో అదే దేశానికి చెందిన చుకనోవపై 5-0 తో సెమీఫైనల్ పోటీలో గెలిచి నిఖత్ జరీన్ ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ పోటీల్లో ఆదివారం ఉజ్బెకిస్థాన్‌కు చెందిన బొబోకునేవాతో తలపడనుంది. నిఖత్ జరీనా ప్రపంచ బాక్సింగ్ పోటీలలో ఫైనల్‌కు చేరడం పట్ల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో గెలుపొందాలని అంతా ఆకాంక్షిస్తున్నారు.



సెమీ ఫైనల్‌లో నిఖత్ జరీన్‌ను విజేతగా ప్రకటిస్తున్న దృశ్యం

ఉమ్మడి జిల్లాలో భారీగా

తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల బదిలీలు

- ఇతర జిల్లాల నుంచి జిల్లాకు బదిలీపై రానున్న ఆయా శాఖల అధికారులు
- కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు

నిజామాబాద్, ఫిబ్రవరి10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేశారు. మల్టీజోన్ పరిధిలో వారిని నియమించారు. ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. ఈమేరకు లాండ్ రెవిన్యూ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులను జారీచేశారు. బదిలీ అయిన తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు వెంటనే చేరాలని ఆదేశాలు ఇచ్చారు. దీర్ఘకాలికంగా జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సూపరింటెండెంట్‌లను కూడా ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. జిల్లాలో డొంకేశ్వర్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రాములును నిజామాబాద్ కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. మోపాల్ తహసీల్దార్ ఖాజామోయినుద్దీన్‌ను రేంజల్ తహసీల్దార్ టి. రాంచందర్‌లను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. డిచ్‌పల్లి తహసీల్దార్ రాజేందర్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న యల్.ప్రవీణ్‌ను కామారెడ్డికి బదిలీ చేశారు. నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న కె.సతీష్‌ను కామారెడ్డికి, జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఎస్‌ఏ రషీద్‌ను జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సూపరింటెండెంట్ వేణుగోపాల్‌ను కామారెడ్డికి బదిలీ చేశారు. వీరు వెంటనే ఆ జిల్లాలో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. మల్టీజోన్‌లో పనిచేస్తున్న తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలో పనిచేస్తున్న కె.సరిత, దిలావర్‌పూర్‌లో పనిచేస్తున్న డి.సరిత, నిర్మల్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న కె.గజానన్, డి. కిరణ్మయిలను జిల్లాకు బదిలీచేశారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో పనిచేస్తున్న తహసీల్దార్ జి.సునీతను జిల్లాకు బదిలీ చేశారు. వీరు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. జోన్-1లో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్లను కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. ఆర్మూర్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయకాంత్‌రావును ఆదిలాబాద్‌కు, అదే మండలంలో పనిచేస్తున్న ఖాజా అబ్దుల్ మాజీద్‌ను జగిత్యాలకు, బోధన్ మండలంలో పనిచేస్తున్న రాజశేఖర్‌ను జగిత్యాలకు, నవీపేట మండలంలో పనిచేస్తున్న అబ్దుల్ అజీజ్‌ను నిర్మల్‌కు, నిజామాబాద్ సౌత్‌లో పనిచేస్తున్న దీపారాణి ని నిర్మల్‌కు, నిజామాబాద్ నార్త్‌లో పనిచేస్తున్న కార్తిక్ రెడ్డి జగిత్యాలకు, నిజామాబాద్ సౌత్‌లో పనిచేస్తున్న వినోద్ కుమార్‌ను జగిత్యాలకు, నిజామాబాద్ రూరల్‌లో పనిచేస్తున్న రంజిత్‌కుమార్‌ను నిర్మల్‌కు, మోపాల్ మండలంలో పనిచేస్తున్న మునీరుద్దీన్‌ను నిర్మల్‌కు బదిలీ చేశారు. ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. ఆదిలాబాద్ మండలంలో పనిచేస్తున్న ఈదర జగదీశ్వరి, లక్ష్మణచాంద మండలంలో పనిచేస్తున్న వి. గంగాధర్, దస్తూరాబాద్‌లో పనిచేస్తున్న తెలంగాణరావు, నిర్మల్‌లో పనిచేస్తున్న ప్రకాష్ బాబుసింగ్, జగిత్యాలలో పనిచేస్తున్న హరీష్ కుమార్‌ను, జగిత్యాల రూరల్ మండలంలో పనిచేస్తున్న వినయ్ సాగర్, పెగడపల్లిలో పనిచేస్తున్న విష్ణువర్ధన్, బీర్కూర్ మండలంలో పనిచేస్తున్న కె.పద్మను నిజామాబాద్‌కు బదిలీ చేశారు. వీరిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.

బాల్కొండలో కత్తిపోట్ల కలకలం



కత్తిపోట్లతో గాయపడ్డ సయ్యద్ రఫీక్, హతరొద్దిన్

ముప్కాల్, ఫిబ్రవరి 10: బాల్కొండ మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం కత్తిపోట్లు తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన బాల్కొండ ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం.. బాల్కొండలోని వన్నెల్ (బి) చౌరస్తాలో గల ఓ హోటల్‌లో సయ్యద్‌రఫిక్, హతరొద్దిన్ టీతాగుతుండగా పాత కక్షలను మనసులో ఉంచుకున్న సయ్యద్ సాగియాన్, సయ్యాద్ రిహన్ అనే ఇద్దరు అన్నదమ్ముళ్లు తమ వెంట తెచ్చుకున్న కత్తితో రఫిక్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రఫిక్‌కు చేతులకు, శరీరంపై గాయాలు కాగా, అడ్డుకోబోయిన హతరొద్దిన్ చేతులకు, ఇతరచోట్ల గాయాలయ్యాయి. రోడ్డుపై కత్తిపోట్ల దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గతంలో వీరిమధ్య ఉన్న పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని వారు దాడికి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి దాడిచేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

- ఆరు గ్యారెంటీలకే పెద్దపీట
- నియోజకవర్గానికి 3500 ఇళ్లు
- ప్రతీ ఇంటికి రూ.5లక్షలు
- రుణమాఫీతో జిల్లాలో 2లక్షల 50 మందికి లబ్ధికి అవకాశం
- ఎన్నికల హామీలను విస్మరించారన్న ప్రజాసంఘాలు

ఇది ప్రజా బడ్జెట్

- మానాల మోహన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



ఎన్నికల హామీలకు అనుగుణంగానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆరు గ్యారెంటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. సంక్షేమానికి ఎక్కువ నిధులను కేటాయించారు. రైతులు, ఇతర వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్‌ను రూపొందించారు. ఇది ప్రజల బడ్జెట్‌ను తీసుకువచ్చారు.

వ్యవసాయ కూలీల ఊసేలేదు..

- పెద్ది వెంకట్రాములు, రైతు సంఘం నాయకుడు



బడ్జెట్‌లో వ్యవసాయ కూలీల ప్రస్తావనే లేదు. వ్యవసాయ కార్మికులందరికీ ఏడాదికి రూ.12వేలను ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించి దీన్ని బడ్జెట్‌లో విస్మరించారు. కౌలు రైతులను ఆదుకుంటామని ప్రకటన చేసి స్పష్టమైన హామీ ఇవ్వలేదు.

నిజామాబాద్, ఫిబ్రవరి 10: (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై జిల్లాలో మిశ్రమ స్పందన వస్తోంది. ప్రభుత్వం ఎన్నికల హామీలకే అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, మిగతా అంశాలపై విస్మరించిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ బడ్జెట్‌పై ఆశలు పెట్టుకుని జిల్లా వాసులకు కొంతవరకు తీపి కబురే వచ్చింది. ఆరు గ్యారంటీలతోపాటు సంవత్సర కాలంలో ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. బడ్జెట్‌పై అధికార పార్టీ నేతలు స్వాగతించగా విపక్షాలు మాత్రం మిశ్రమ స్పందన వెలువరిచారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసన మండలిలో మంత్రి శ్రీధర్‌బాబులు ప్రవేశపెట్టారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రూ. 2,75,891 కోట్లుగా ప్రకటించగా ఇందులో ఆరు గ్యారెంటీల అమలుకే రూ.53,196 కోట్లను కేటాయించారు. వ్యవసాయం, పంచాయతీ రాజ్, నీటిపారుదల ప్రాజెక్టులకు అధికంగా నిధులను కేటాయించారని, వీటితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లు..

ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లకు అనుమతి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 19,250 ఇళ్లకు ఈ బడ్జెట్‌లో అనుమతులు ఇవ్వనున్నారు. ప్రతీ ఇంటికి రూ.5లక్షలు అందించనున్నారు. రైతు రుణమాఫీ రూ.2లక్షల వరకు చేస్తామని ప్రకటించడంతో సన్న, చిన్నకారు రైతులతో పాటు పెద్ద రైతులకు కూడా మేలు జరగనుంది. జిల్లాలో 2లక్షల 50 వేల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వీరితోపాటు కౌలు రైతులను కూడా ఆదుకుంటామని ప్రకటించడంతో వారికి కూడా కొంతమేలు జరిగే అవకాశం ఉంది. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించడంతో కొన్ని విద్యా సంస్థలకు, వైద్య సేవలకు నిధులు అందనున్నాయి. నీటిపారుదల శాఖకు కూడా నిధులు కేటాయించడంతో జిల్లాలోని ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీకి కూడా కొంతమేర నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ బడ్జెట్‌ను అధికారపార్టీ నేతలు స్వాగతించగా, ప్రజాసంఘాల నాయకులు, ఇతర పార్టీల నేతలు మాత్రం మిశ్రమ స్పందనను వెలుబరిచారి.

ప్రణాళిక బద్ధమైన బడ్జెట్

- డాక్టర్ కేశవులు, చైర్మన్, తెలంగాణ మేధావుల సంఘం



ప్రణాళిక బద్ధమైన బడ్జెట్ ఇది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశాలకు ప్రాధాన్యమిచ్చారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలు, కార్మిక, మహిళా సంక్షేమం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, ఉద్యోగం, ఉపాధి కల్పనకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.

విద్యారంగంపై నిర్లక్ష్యం

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎన్.నరేంధర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించింది. ఆశించినంత నిధులు కేటాయించకకుండా నిర్లక్ష్యం చేసింది. విద్యారంగం బలోపే తం కోసం కృషి చేస్తామని బీఆర్‌ఎస్ చేసిన తప్పులనే సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నట్టుగా బడ్జెట్ ఉంది.

A VI ANAND FANTASY
From the Director of

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

BLASTING BLOCKBUSTER **నేడే చూడండి**



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్వ - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00

TRUE LOVE TRUE HIT **నేడే చూడండి**



(టికెట్ ధర : 110/- 80/- 50/-


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.35,1.50,4.50	ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియం - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 నోవా - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40

GEETHA FILM DISTRIBUTORS



MUKTA A2 CINEMAS	RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN CINEMAS: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |	AAA CINEMAS AMEERPET
MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR	TIVOLI SECUNDERABAD
INDRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA	MOVIE MAX AMR MALL - MOULALI

PRIYA THEATRE MALLAPALLI	METRO THEATRE BAHADURPURA	SAI RAJA MUSHEERABAD

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో


ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివరంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి / ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ / ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.25,7.30	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 11.20,2.45,6.20,9.35
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00	లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BR హైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట

GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BHAVANI FILMS 9848028739

GLOBAL CINEMAS LLP

16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి


నవీపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవీపేట,ఫిబ్రవరి10: ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ కోరారు. శనివారం నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈ దేశవ్యాప్త సమ్మె చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఆంజనేయులు, దేవకి, రాధ, తదితరులున్నారు.

దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు టీయూ ఔట్ సోర్సింగ్ మద్దతు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10: కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక వైఖరికి నిరసనగా ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు తెలంగాణ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మద్దతు తెలిపారు. శనివారం వర్సిటీ కళాశాల ఎదుట ఐఎఫ్‌టీయూ నాయకులతో కలిసి వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ పేరుతో 17ఏళ్లుగా తాము శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని టీయూ ఔట్ సోర్సిం గ్ ప్రతినిధి వర్సిటీ యూనియన్ సెక్రటరీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మి కుల సమ్మెకు అన్ని వర్గాలు మద్దతుతెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు శివకుమార్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది మధులిక, సురేష్, రవీందర్ నాయక్, బబ్లూ, నవ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను విజయవం తం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూని యన్ ప్రతినిధులు కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్క రించి వారిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జేపీ గంగాధర్, నాయకులు ఖాజామైనుద్దిన్, ఐఎఫ్‌టీయూ నాయకులు భూమన్న పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘ కార్యవర్గ ఎన్నిక

ఇందల్‌వాయి, ఫిబ్రవరి 10 :మండల గంగపుత్ర సంఘ నూతన కార్య వర్గాన్ని శనివారం మండల సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ గౌరారం, స్వామి సిర్నాపల్లి, కార్యదర్శిగా హన్మంతు ఇందల్‌వాయి, కోశాధికారిగా బైసాగంగాధర్ ఇందల్‌వాయిలను ఎన్నుకోవడం జరిగింద న్నారు.

స్వామినాథన్ సిఫారస్‌లను అమలు చేయాలి

- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి


కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం ముగ్గురు మేధావులు, రాజనీతిజ్ఞులు దివంగత మాజీ ప్రధానులు పి.వి.నరసింహరావు, చరణ్ సింగ్, హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌లకు అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని వీరిని ఆలస్యంగానైన గుర్తించడం హర్షదాయక మని కాని రైతుల శ్రేయస్సును కోరుతూ స్వామినాథన్ చేసిన సిఫారస్‌లను ప్రభుత్వం అమలు పర్చిన రోజునే నిజమైన గౌరవం లభిస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షుడు సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం కమ్మర్‌పల్లి మం డలపార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ముగ్గు మేధావులు,రాజకీయనీతిజ్ఞులు దేశానికి అందించిన వారి సేవలకుగాను భారతరత్నఇచ్చి గౌరవించుకోవడం మంచి పరిణామం అన్నారు. అయితే వ్యవసాయరంగంలో అనేక పరిశోధనలు, సమీక్షలు చేసి విపత్తు సమయాల్లో రైతును ఆదుకొనే పద్ధతులను వివరిస్తూ స్వామినాథన్ చేసిన సిఫార్‌లను కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో అమలుచేస్తామన్న హమీలు విస్మరించిందని విమర్శించారు. హరితవిప్లవ పితామహుడు ఎంఎస్. స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చి చేతులు దులుపుకోవడంకాదు ఆయన చేసిన సిఫారస్‌లను అమలుచేసిన రోజునే ఆయనకు ఇచ్చిన భారతరత్నకు బిరుదుకు సార్థకత లభిస్తోందన్నారు. ఆయన చేసిన సిఫారస్‌లమేరకురైతులకు మద్దతుధరను చట్టబద్దత చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎర్రజొన్న రైతులకు న్యాయం జరిగేలా చూడాలి..

ఈ ప్రాంతంలో రైతులు పండించిన ఎర్రజొన్నపంట కోతలు ప్రారంభమయ్యాయి. మోర్తాడ్, వేల్పూర్ తదితర గ్రామాల్లో కోతలు 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయి. అయితే ఎప్పటిమాదిరే వ్యాపారుల బుద్ధి మాత్రం మానలేదు. వ్యాపారులంత సిండికేట్‌గా మారి మొదట్లో ధరలు పెంచి క్రమంగా ధరలను తగ్గిస్తూ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని ధరలు తగ్గిస్తూ లాభాలు పొందాలని చూస్తున్నారని రైతులు మాత్రం తొందరపడి వారి ఉచ్చులో పడకూడదని అన్నారు. అయితే రైతులను నట్టేట ముంచడానికి చూస్తున్న వ్యాపారులను జిల్లా కలెక్టర్ పిలిపించి మాట్లాడి రైతులకు తగు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీన్, మండలకిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, రైతులు పాలెపు నర్సయ్య, రేవతి గంగాధర్, సుంకెట బుచ్చన్న, శ్రీనివాస్, ప్రతాప్, సూరస్వామి, నర్సారెడ్డి, నల్లగణేస్ గుప్త పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ ఎంఎల్, ప్రజాపంథ నాయకులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10: భారత దేశంలో 14 రాష్ట్రల్లో విస్తరించి పీసీసీ (సీపీఐ) ఎంఎల్, ప్రజాపంథ, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ, ఇన్సియేటివ్ మూడు విప్లవ కమ్యూనిస్ట్ పార్టీల విలీనమైన సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీగా ఏర్పాడుతున్న సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐఖ్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి వెంకన్న పిలపునిచ్చారు. ఈసందర్భంగా పోస్టర్‌లను కమ్యూనిస్ట్ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుందన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేక పోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశపెట్టుబడిదారి విధా నం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్ట్ విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకో వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథ కార్యదర్శి మురళి, గంట రాజేందర్, మోహన్ రాందాస్, సాయిబాబా, గంగాధర్, సాయిలు, లక్ష్మీ, సుజాత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు

పెద్దబజార్, ఫిబ్రవరి10: మార్చి 3న జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి అన్నారు. శనివారం నగరంలోని పద్మశాలీ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పద్మశాలి సంఘం సలహాదారుడిగా డాక్టర్ సత్యనారా యణను ఎన్నికల అధికారిగా నియమించినట్లు చెప్పారు. అధ్యక్షకార్యదర్శులతో పాటు 21పదవులకు ఎన్నికలు జరుపుతామన్నారు. ఈనెల 14నుంచి 16వరకు నామినేషన్ల స్వీకరణ, 17న స్క్రూటీని, 18నుంచి 19వరకు ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వారు ఎన్నికల అధికారి డాక్టర్ సత్యనారాయణకు నామినేషన్ పత్రాలను సమర్పించాలన్నారు. జిల్లాలోని పద్మశాలి సంఘ సభ్యుడు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈసమావేశంలో సంఘ ప్రధానకార్మదర్శి పులుగం హన్మండ్లు, గురుచరణ్, గుడ్లభూమేశ్వర్, దేవిదాస్, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

'నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల ఉండదు'

పెద్దబజార్, ఫిబ్రవరి 10:నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రజా ఆరోగ్య సమస్య ఏర్పడుతోందని డీఎం హెచ్‌వో డాక్టర్ సుదర్శనం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నులిపు రుగుల బారిన పడకుండా ప్రభు త్వాలు నివారణ చర్య లు చేపడుతున్నా యన్నారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహారం లోపం కలిగిస్తుం దన్నారు. ఆయా రాష్ట్రాల్లో, జిల్లాలో పాఠశాలలో, అంగన్ వాడీల్లో చిన్నారులకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏవో, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల కిడ్నాప్ కేసులో ఇద్దరి అరెస్టు

రుద్రూరు, ఫిబ్రవరి 10: చిన్నారుల కిడ్నాప్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబరు నెలలో రుద్రూరు మండలం అక్బర్‌నగర్ డబుల్ బెడ్ రూమ్‌లో ఉండే గోసం దుర్గవ్వ, ఆమె కొడుకు గోసం కాశీరాం (3 నెలలు) కనపడటం లేదని పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో ఉండగా గోసం దుర్గవ్వ యొక్క శవం మహారాష్ట్ర బిలోలి శివారులో లభించింది. కాని కొడుకు కాశీరాం ఆచూకీ లభించలేదు. ఈకేసు దర్యాప్తు చేస్తుండగా పెంటఖుర్దు గ్రామానికి చెందిన ద్యవన సాయమ్మ, బోధన్ పాండు ఫారంకు చెందిన దూళిగి సాయిలు ఇద్దరు కలిసి డబ్బుల కొరకు దుర్గవ్వను, ఆమె భర్త సాయిలును నమ్మించి మహారాష్ట్ర వైపు తీసుకెళ్లి అక్కడ మద్యం తాగించి దుర్గవ్వను చంపి ఆమె దగ్గర నుంచి కొడుకును కిడ్నాప్ చేసుకుని తీసుకుని వెళ్లి హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి లక్ష రూపాయలకు అమ్మారని, ఆ తరువాత ఫిబ్రవరి 4న నిజామాబాద్ రూరల్ స్టేషన్ పరిధిలో కూడా సుమారు ఒకటిన్నర వయసు ఉన్న గణేష్ అనే పిల్లవాడిని కూడా కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు చెం దిన అదే వ్యక్తికి లక్ష రూపాయల కొరకు అమ్మార న్నారు. ఈఇద్దరు నిందితులను శనివారం రుద్రూరు సీఐ జయేష్‌రెడ్డి, రుద్రూరు ఎస్ఐ మహేందర్ పట్టుకుని విచా రిం చగా నేరాలను ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. కిడ్నాప్ అయిన పిల్లల ఆచూకీ కొరకై స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు.


సాయమ్మ, ధూళిగి సాయిలు

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేత

మోర్తాడ్, ఫిబ్రవరి10: మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన నర్సు అనే మహిళకు శాస్త్రచికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ రూ.లక్ష ఎల్‌వోసిని కుటుంబ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మోకాలి శాస్త్రచికిత్స కోసం చేరిన నర్సుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో కుటుంబ సభ్యులు ముత్యాల్ సునీల్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు సునీల్‌కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

కందకుర్తిలో బంగారం చోరీ

రెంజల్,ఫిబ్రవరి10: మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన ఆకుల గంగామణి అనే మహిళకు చెందిన మూడు తులాల బంగారం అపహరణ గురైందని ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందకుర్తి గ్రామానికి చెందిన ఆకుల గంగామణి ఉదయం వేళ పెళ్లికి వెళ్లేందుకు బంగారాన్ని బయటకు తీసిందని, అంతలో పాలు పోసేందుకు వచ్చిన వ్యక్తి పాలు పోసి వెళ్లడంతో పాలను ఇంట్లోకి తీసుకెళ్లి తిరిగి వచ్చే సరికి బంగారం అపహరణ గురవ్వడంతో పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి బోధన్ రూరల్ సీఐ నరేష్ క్లూస్ టీమ్‌తో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. బాధితురాలు ఆకుల గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

'ఆరోపణలు చేయడం కాదు నిరూపించాలి'

సిరికొండ ఫిబ్రవరి 10:పీఏసీఎస్ ఛైర్మన్‌పై అవినీతి ఆరోపణలు చేయడం కాదు వాటిని నిరూపించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తోట రాజన్న కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు.సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తూంపల్లి పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు అబ్బాస్,కొండూర్ మాజీ సర్పంచ్ నర్సారెడ్డితో కలిసి తోటరాజన్న మాట్లాడారు. సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, వారు మాట్లాడిన విషయాల్ని అబూతకల్పనలన్నారు

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత

మోపాల్, ఫిబ్రవరి 10 :మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల తిరుపతి ఆలయ సమీపంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితులకు శనివారం ఎస్ఐ గంగాధర్ అప్పగించారు.సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన రజిత గత ఏడాది మార్చి 15వ తేదీన సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.శనివారం పోలీ సు స్టేషన్ సిబ్బంది కే.జ్యోత్స్న, రవితేజలు చాకచక్యంగా సెల్‌ఫోన్‌ను గుర్తి ంచి దానిని స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐగంగాధర్ బాధితులకు అప్పగించారు.

పెళ్లిరోజే మృత్యు ఒడిలోకి..

- భిక్కనూరు వద్ద రోడ్డు ప్రమాదం ● భార్య మృతి, భర్తకు గాయాలు


ప్రమాదస్థలంలో కుటుంబ సభ్యులు, మృతురాలు నవ్య (ఫైల్)

భిక్కనూరు, ఫిబ్రవరి 10: పెళ్లిరోజును ఎంతో సందడిగా, ఆనందంగా జరుపుకుందామని ఎన్నో ఆశలతో ఉదయాన్నే లేచి శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో దంపతులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేసి సిద్దిపేట జిల్లా కూడవెళ్లికి వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి పెళ్లిరోజు వేడుకలను చేసుకోవడానికి తిరిగి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి భార్య మృతిచెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన భిక్కనూరు మండలకేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. భిక్కనూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరుకు చెందిన జేపీ స్వామిగౌడ్- నవ్య దంపతులు. వీరు భిక్కనూరు శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజారిగా కొనసాగుతున్నారు. పెళ్లిరోజు కావడంతో శుక్రవారం రాత్రే తెల్లవారుజమున లేచి ఏమేమి చేయాలో నిర్ణయించుకున్నారు. ఆప్రకారమే ఉదయాన్నే లేచి నిత్యం వారు కొలిచే ఇంటి దైవం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన ద్విచక్రవాహనంపై సిద్దిపేట జిల్లా కూడవెళ్లికి వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరిగి ఇంటికి వస్తుండగా భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద 44వ జాతీయరహదారిపై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో నవ్య(41) అక్కడిక్కడే మృతిచెందగా, స్వామిగౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, స్నేహితులు పెద్దఎత్తున చర్చి చౌరస్తా వద్దకు చేరుకుని బోరున విలపించారు. ఈ మేరకు భిక్కనూరు ఎస్సై సాయి కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని గాయపడిన స్వామిగౌడ్‌ను కామారెడ్డికి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించగా, నవ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిపోవడంతో పోలీసులు పునరుద్ధరించారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

● మహిమాన్విత క్షేత్రం వేంకటేశ్వరస్వామి ఆలయం ● నేటి నుంచి ఆలయ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం


మెండోరలో కొలువైన వేంకటేశ్వర ఆలయం


ఊరేగింపునకు సిద్ధమైన దేవతమూర్తులు

మెండోర, ఫిబ్రవరి10: ఆధ్యాత్మికతకు నిలయమైన కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైన మెండోర గ్రామంలోని కలియుగ ప్రత్యక్ష దైవం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ పదోవార్షిక బ్రహ్మోత్స వాలు నేటి నుంచి 15 తేది వరకు కొనసాగనుననన్నాయి. వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నిత్యపూజలతో శ్రీవెంకటేశ్వరస్వామి వారు కోరిన భక్తులకు కొంగు బంగారమై కల్యాణ వెంకటేశ్వరస్వామి వారు ఆల యం జిల్లాలోనే ప్రసిద్ధి చెందింది.

● ఆలయంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉత్సవ విగ్రహాలు

400సంవత్సరాల చరిత్ర కలిగిన ఉత్సవ విగ్రహాలు ఉండడం ఈ ఆలయానికి మరో ప్రత్యేకత గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయ చరిత్ర ఈ విధంగా ప్రాచుర్యంలో ఉంది. గ్రామంలో గ్రామసులు అంత ఉత్సవమూర్తుల దగ్గరికి వెళ్లి మొదట మొక్కులను తీర్చుకొని శుభకార్యాలు మొదలు పెట్టేవారు. గ్రామంలో దసరా పండగను పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలను సైతం ఘనంగా నిర్వహించేవారు. స్వామివారికి వాహన సేవలను, ఆ రోజుల్లో ఘనంగా నిర్వహించి అన్నదానం నిర్వహిస్తారు.

● గ్రామస్థుల కృషితో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం

గ్రామస్థులంతా ఏకమై సమావేశం నిర్వహించుకొని ఆలయ నిర్మాణం కోసం నిర్ణయించుకొని కలియుగ దైవం తొలి దైవంగా భావించే కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించుకోవాలని సంకల్పించారు. 2001 సంవత్సరంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజను చేశారు. తమిళనాడుకు చెందిన ప్రముఖ ఆలయ నిర్మాణకర్తలతో వివిధ కళ కాండంతో ఆలయాన్ని నిర్మించారు. 2014 ఫిబ్రవరి మాసంలో వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించిన శ్రీ పద్మవతి అండాల్ సమేత వేంకటేశ్వర విగ్రహాలను తెప్పించు ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో బారి ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాట్లు చేశారు. దిన దిన ప్రవర్తమా నంగా ఆలయ ప్రచాస్త్యం చుట్టు ప్రక్కల గ్రామాలకు తెలియడంతో ఎంతో వ్యయ ప్రయసాలకు ఓర్చుకొని వారు తిరుమల తిరుపతికి వెళ్లలేని స్వామివారి భక్తులు ఆల యానికి అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటూ శుభాకార్యాలు చేసుకుంటారు.

● ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు

నేటి నుంచి 15వ తేదీ వరకు జరిగే ఆలయ వార్షికోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లును ఆలయ గ్రామ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి జరిగే ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. 13న ధ్వజరోహణ, దేవత ఆహ్వానం స్వామివారి ఎదుర్కొలు, 14న స్వామివారి కళ్యాణం, సాయంత్రం రథోత్సవం, 15న సుద ర్శన నరసింహ వాహనం చక్రస్నానం, అన్నదానం, ఏకాంతసేవ ఉంటోందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

అసత్య ప్రచారాలను నమ్మొద్దు: ఎస్సై


బాల్కొండలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై శంకర్

ఇందల్‌వాయ, ఫిబ్రవరి 10: ఇటీవల కాలంలో సోషల్‌మీడియా, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా చిన్న పిల్లల కిడ్నాప్‌లను కొందరు తప్పుడుప్రచారం చేస్తున్నారని ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని పోలీసులు తెలిపారు. శనివారం మండలంలోని సిర్నాపల్లిగ్రామంలో ప్రజలకు దీనిపై అవగాహన కల్పించారు. పోలీసులు చిన్నపిల్లల కిడ్నాప్‌లపై నిజామాబాద్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు గస్తీ ముమ్మరం చేసి కిడ్నాప్ ఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టామని, కొంత మంది ఆకతాయిలు ఇలాంటి వార్తలు అదునుగా చేసుకుని గ్రామాల్లోకి కొత్తవారు రాగానే ఎలాంటి విచారణ చేసుకోకుండా వారిపై దాడికి దిగడం చట్టరీత్యా నేరమన్నారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ రూరల్, టౌన్, ఆర్మూర్, పరిధిల్లో ఇటీవల మూడు కిడ్నాప్ కేసులు జరిగాయి. కిడ్నాప్‌కు గురయిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందన్నారు.అనుమానితులను విచారిస్తున్న వీడియోలను సోషల్ మీడి యాలో పోస్ట్ చేసి వారిని కిడ్నాపర్లుగా స్వీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీంతో సామాన్య ప్రజలు భయాందోలకు గురవు తున్నారన్నారు. ప్రతీ ఒక్కరు సోషల్‌మీడియా ద్వారా ఇతరులకు పంపే ముందు నిజనిజాలు తెలుసుకుని ఫార్వర్డ్ చేయాలని అసత్య ప్రచా రాలు చేస్తే పోలీసులు వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్తవారు సంచరిస్తే వారిపై దాడికి దిగకుండా స్థానిక పోలీసు స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. తక్షణమే పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేస్తామన్నారు.

● విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ముప్కాల్: కిడ్నాప్ సంఘటనతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బాల్కొండ ఏఎస్సై శంకర్ సూచించారు. శనివారం బాల్కొండ మండలంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో గుర్తుతెలియని వ్యక్తులు తిరిగితే ఎప్పటికప్పుడు గమనించి పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. పరిచయం లేని వ్యక్తులు ఎటువంటి తినుబండరాలు ఇచ్చిన తీసుకోవద్దని వివరించారు. పిల్లలు ఒంటరిగా తిరగవద్దని, తల్లిదండ్రులు, పిల్లలను అనుకరిస్తూ వారి బాగోగులను చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ప్రజలు, విద్యార్థులు కిడ్నాప్‌లు, ఇతర పుకార్లను నమ్మవద్దని ఎస్సై సీహెచ్.తిరుపతి అన్నారు. శనివారం జక్రాన్‌పల్లి, అర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండరాలను తీసుకోవద్దు

నవీపేట: అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండరాలను తీసుకోవద్దని ఎస్ఐ యాదగిరి గౌడ్ అన్నారు. శనివారం నవీపేట ఆర్టీసీ బస్టాండ్‌లో పలువురు పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గఫర్, తదితరులున్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● ఆర్మూర్ స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి

ఆర్మూర్‌రూరల్, ఫిబ్రవరి10: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆర్మూర్ స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి వకుళభరణం వెంకటేశ్వర్ అన్నారు. శనివారం ఆర్మూర్ మం డలం కోమన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టెబుల్ టెన్నిస్ టోర్నీలో విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాధనకు పట్టుదలతో కృషి చేస్తేఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు.విద్యార్థులకు సమా చార హక్కు చట్టంపై న్యాయవాది గటడి ఆనందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కవిత, ఉపాధ్యాయు లు ఇట్టెం గోపాల్, వినోద్‌కుమార్,గడ్డిచిన్నయ్య, ఎం.సాయన్న, జయశ్రీ, రాజేందర్‌గౌడ్, భగవంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ న్యాయాధికారి

తొర్లికొండలో వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు


స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి,ఫిబ్రవరి10: మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం వేంకటేశ్వర స్వామి దేవాలయ ఉత్సవాలను భక్తులు,గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకీని భక్తులు కొండపై చుట్టూప్రదక్షిణ చేశారు.ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేకపూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వ హించారు.నూతనంగా నిర్మించినున్న వేం కటేశ్వరస్వామి నిర్మాణానికి భక్తులు, గ్రామస్థులు విరాళాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన


డొంకేశ్వర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇంప్యాక్ట్ ట్రైనర్ గొల్లపల్లి గంగాధర్

డొంకేశ్వర్, ఫిబ్రవరి10: డొంకేశ్వర్ మండల ప్రభుత్వ పాఠశాలలో వీసడం మోటివేషన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సన్నద్ధం కోసం అవగాహన, మోటివేషన్ సర్టిఫైడ్ ఇంప్యాక్ట్ ట్రైనర్ గొల్లపల్లి గంగాధర్ నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఏ విధంగా వృద్ధి చెందాలని నేర్పించారు. పరీక్షలు ఏవిధంగా రాయలి, ప్రతీ విద్యార్థికి విద్యను అందేటట్లు కృషి చేయడంతో పాటు విద్యతో జ్ఞానాన్ని సంపాదించుకోని వ్యాపారం మేళకువాలను చెప్పారు. విద్యార్థిదశ నుంచే అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు మేళకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో శేషగిరి,హెచ్ఎం,సదానంద్,చారి, సాయిలు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి అన్యాయం చేసిన వారిని ఉపేక్షించేదిలేదు

● సోషల్‌మీడియాలో ప్రచారాలు మానుకోవాలి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి

పెద్దబజార్, ఫిబ్రవరి10 :బీజేపీ పార్టీలో ఉంటూ పార్టీకి అన్యాయం చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి స్పష్టం చేశారు. పార్టీలో ఉంటూ ఎటువంటి అనుమతులు లేకుండా సోషల్‌మీడియాలోకాని, పత్రిక సమావే శాలను నిర్వహించ రాదని, పార్టీలో క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి నుంచి జిల్లా అధ్యక్షుడిగా నేను ప్రతీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహిం చరాదని తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేయడం లేదని బీజేపీ జాతీయ, రాష్ట్ర జిల్లా, మండల,బూత్ అధ్యక్షుడు అంచెలంచెల వ్యవస్థ ఉంటోందని అక్కడి నుంచి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలంరాజు, పోతన్‌కర్ లక్ష్మినారయణ, గడ్డెభూ మన్న, నారాయణయాదవ్,కార్పొరేటర్లు సుక్కమధు, బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, కిషోర్ తదతరులు పాల్గొన్నారు.

స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు ఆంగ్ల భాష పరిజ్ఞానానికి దోహదం


విద్యార్థులకు ఆంగ్ల భాష ప్రాధాన్యతను వివరిస్తున్న ఉపాధ్యాయులు

రుద్రూరు, ఫిబ్రవరి 10 : ఆంగ్లభాష పరిజ్ఞానానికి స్పెల్ విజర్డ్, డ్రామా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రుద్రూరు మండల విద్యా వనరుల కేంద్రంలో 8, 9వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి స్పెల్ విజర్డ్, డ్రామా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ పోటీలలో స్పెల్ విజార్డ్‌లో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ (బాలిక) విద్యార్థిని గెలుపొందగా, డ్రామా విభాగంలో మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులు గెలుపొం దారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు రామాగౌడ్, పద్మ, సుమ లత, డాక్టర్ శ్రీనివాస్ రాజు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ శంకర్ తదితరులు పాల్గొ న్నారు. గెలుపొందిన విద్యార్థులు ఈనెల 13న జిల్లాస్థాయి పోటీలో పాల్గొంటారు.

మొరం టిప్పర్ల యజమానులకు జరిమానా

నవీపేట,ఫిబ్రవరి10: మండలంలోని కోస్లీలో అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకోవడం జరిగిందని తహసీల్దార్ ధన్‌వాల్ తెలిపారు. సంబంధిత టిప్పర్ల యాజమానులకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున జరిమాన విధించడం జరిగిందని ఆయన అన్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు చేపడితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

కానిస్టేబుల్‌కు గాయాలు

రెంజల్,ఫిబ్రవరి10: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ విధులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా కళ్యాపూర్ గ్రామం వద్ద ఎదురుగా వచ్చి మోటార్ సైకిల్ ఢీకొనడంతో కానిస్టేబుల్ గంగాధర్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కానిస్టేబుల్ గంగాధర్‌ను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

ఇందల్‌వాయ, ఫిబ్రవరి 10 :రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం టోల్‌ప్లాజా వద్ద 44వ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, డిచ్‌పల్లి సీఐ.మల్లేష్‌ల ఆధ్వర్యంలో శనివారం బైక్‌ర్యాలీ నిర్వహించి రోడ్డుప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతీ ఒక్కరు జాగ్రత్తలను పాటిస్తూ వాహనాలను నడు పాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇందల్‌వాయి పోలీసు సిబ్బంది, టోల్‌ప్లాజా సిబ్బంది చలపతిరావ్, తదితరులు పాల్గొన్నారు.


బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పట్టుబడిన పీడీఎస్ బియ్యం వేలంపాట


వేలం పాట నిర్వహిస్తున్న తహసీల్దార్

బోధన్ రూరల్, ఫిబ్రవరి 20 : బోధన్ పట్టణంలో రెండు సంవత్స రాలుగా అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శనివారం వేలం పాట నిర్వహించినట్లు బోధన్ తహసీల్దార్ గంగాధర్ అన్నారు. శనివారం బోధన్ తహసీల్దార్ కార్యాలయంలో 416 క్వింటాళ్ల 60 కిలోల బియ్యాన్ని వేలం పాట నిర్వహించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూ.20కి కిలో చొప్పున తీసుకోవాలని పేర్కొనగా వేలంపాటలో పాల్గొన్న వారు 18 నుంచి రూ.19 వరకు వేలంపాటలో పాడారని వివరించారు. ఈ విష యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, ఆర్ఐ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోటగిరి,ఫిబ్రవరి10: కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కిడ్స్ అధ్యక్షుడు తాటి వీరేశం తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 1974 నుంచి 2000సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్రేన్ ఢీకొని వ్యక్తి మృతి

ఆర్మూర్‌టౌన్,ఫిబ్రవరి10: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తాలో క్రేన్ ఢీకొని శనివారం మామిడిపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాన (65) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పెర్కిట్ నుంచి ఆర్మూర్ వస్తున్న క్రేన్ చౌరస్తాలో ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడడంతో అక్కడే ఆగింది. కొద్ది సమయంలో గ్రిన్‌సిగ్నల్ పడడంతో క్రేన్ ముందుకు సాగుతుండగా మౌలాన టైర్ కిందపడి మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని ఎస్సై గంగాధర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ శాసనసభ బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం చేసిందని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకురాలు జయంతి అన్నారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. శాసన ఎన్నికలో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు విద్యరంగానికి 15శాతం నిధులు కేటాయించలేదని, కేవలం 8.11శాతం బడ్జెట్ కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుంద న్నారు. విద్యారంగానికి 21,389 కోట్లు, వర్సిటీలకు 500కోట్లు నిధు లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టి ప్రభుత్వం నిరుత్సాహపరిందన్నారు.విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని, మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

వేంకటేశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నిక

ఇందల్‌వాయ, ఫిబ్రవరి 10 :మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన అధ్యక్షుడిగా అన్నరం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోపాల్, కోశాధికారి రాజురవి, జనరల్ సెక్రటరీ చింతల కిషన్, కార్యదర్శి సాయిరెడ్డి, ప్రధాన సలహాదారుడిగా గంగాధర్‌లను ఏకగ్రీంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతన కమిటీ సభ్యులను గ్రామస్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చింతలదాస్, చెక్ పవర్ సాయన్న, సాయిబాబ, తదితరులు ఉన్నారు.

'పాఠశాలలకు రక్షణ కల్పించాలి'


పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పెర్కిట్, ఫిబ్రవరి10: ఆర్మూర్ మండలం ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అధ్యక్షుడు నలంద ప్రసాద్ పిల్లల కిడ్నాప్‌ల ఊదంతల మీద పోలీస్ స్టేషన్‌లో ఇన్‌చార్జీ అధికారి గుణవంత్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పాఠశాల వద్ద పర్యవేక్షణ చేస్తామని, అనుమానితులు కనిపిస్తే ఫిర్యాదులు చేయాలని తల్లిదండ్రులు భయాందోళనకు గురికావద్దని పోలీస్ శాఖవారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ బాధ్య తలు కాంతి గంగా రెడ్డి, బాషిత సుందర్, విద్యా గోపికృష్ణ, విద్యప్రవీన్ పవార్, భరత్‌చంద్ర మల్లయ్య, జంటిల్‌కిడ్స్ ప్రకాష్, స్కాలర్స్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆత్మ జ్ఞానం

నవీపేట,ఫిబ్రవరి10: ప్రతి రోజు ధ్యానం చేయాలని, ధ్యానం చేయడం ద్వారా ఆత్మజ్ఞానం పొందే అవకాశం ఉందని పిరమిడ్ ఆధ్యాత్మిక సొసైటీ జిల్లా అధ్యక్షులు సాయికృష్ణా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జన్నేపల్లిలోని ప్రకృతి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఆయన మాట్లాడారు. శాకాహారాన్ని ఆహారంగా భుజించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, దేవదాసు, రాజు తదితరులున్నారు.




చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.140	రూ.215	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	: రూ.145	రూ.220	రూ. 250



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.64,300	రూ.59,500	రూ.750

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : లాల్‌సలామ్ (12.00,3.15,6.30,9.45)
స్క్రీన్-2 : ఈగల్ (12.20,7.00)
: హనుమాన్ (3.40)
:ట్రూలవర్ (10.20)
స్క్రీన్-3 : తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (10.15)
: యాత్ర-2 (1.25,7.15,10.20)
:ట్రూలవర్ (4.20)
స్క్రీన్-4 :కెమరామెన్ గంగాతో రాంబాబు (12.25)
:తేరి బాతోన్‌మే అయిసాఉల్జాదీయా (3.40,6.50,10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : ఈగల్ (10.30,1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2 : యాత్ర-2 (1.30,,10.35)
:అంబాజీపేటమ్యారేజ్‌బ్యాండ్ (4.35)
: లాల్‌సలామ్ (7.35)
స్క్రీన్-3 :ట్రూలవర్ (10.40,1.35,4.25,10.30)
:హనుమాన్ (7.25)
:లాల్‌సలామ్ (10.30)



దేవి : హనుమాన్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహాల్ : ఈగల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : అంబాజీపేట మ్యారేజీబ్యాండ్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : లాల్‌సలామ్ (11.15, 6.15,)
:యాత్ర-2 (2.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్